సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం । 16 । జూన్ । 2024



ఘనంగా తులసీదళార్చన

విశాఖ నగరంలోని కనకమహాలక్ష్మి దేవ స్థానంలో అమ్మవారికి శనివారం సహస్ర తులసీదళార్చన నిర్వహించారు. 8లో



పోటెత్తిన భక్తజనం

విశాఖ రుషికొండపై శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. 8లో



సాగర తీరంలో సాయి పల్లవి

భీమిలి బీచ్‌రోడ్డు మంగమారిపేటలో జరుగుతున్న సినిమా చిత్రీకరణలో ప్రముఖ హీరోయిన్ సాయి పల్లవి పాల్గొన్నారు. 8లో

న్యూస్‌రీల్

నేడు, రేపు పాడేరులోనే అరకు ఎంపీ

సాక్షి,పాడేరు: అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజారాణి ఆది, సోమవారాల్లో పాడేరులోని ఆమె నివాస గృహంలో అందుబాటులో ఉంటారని ఎంపీ క్యాంపు కార్యాలయం సిబ్బంది శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పాడేరు, అరకులోయ నియోజకవర్గాల పరిధిలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ అభిమానులు ఎంపీని కలవవచ్చని వారు పేర్కొన్నారు.

శ్రీవారికి వెండి ఆభరణాల బహూకరణ



వెండి ఆభరణాలు అందజేస్తున్న దాత

రంపచోడవరం: ఐ పోలవరం జంక్షన్‌కు సమీపంలో టీటీడీ నిర్మించిన శ్రీవారి ఆలయాన్ని శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. రాజమహేంద్రవరానికి చెందిన భక్తురాలు కె.లక్ష్మీసుందరి స్వామి వారికి వెండి ఆభరణాలు అందజేశారని ఆలయ అధికారి నారాయణరాజు తెలిపారు. స్వామిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం రాజమహేంద్రవరానికి చెందిన భక్తుడు గురప్రసాద్ అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

ఉన్నత పాఠశాలల్లో స్కౌట్ అండ్ గైడ్స్ అమలు

- డీఈవో బ్రహ్మాజీరావు



స్కౌట్ అండ్ గైడ్స్ రూపకర్తల చిత్రపటాల వద్ద నివాళి అర్పిస్తున్న డీఈవో బ్రహ్మాజీరావు

సాక్షి,పాడేరు: జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్టు డీఈవో బ్రహ్మాజీరావు తెలిపారు. స్థానిక తలారిసింగి గిరిజన సంక్షేమశాఖ ఉన్నత పాఠశాలలో శనివారం హెచ్ఎంలు, పీడీ, పీఈటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ రూపకర్తలు స్మిత్ బాడెన్ పౌల్,ఓలెవ్ క్లేర్ సోన్స్‌ల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో స్కౌట్ అండ్ గైడ్స్ అమలుకు పీడీలు, పీఈటీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుచేస్తామన్నారు. సీనియర్ హెచ్ఎం రీమలి జాన్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

చింతూరు: స్థానిక గురుకుల పాఠశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి మూడు, నాలుగు తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మూడో తరగతిలో ఎస్టీలకు 57, ఎస్సీ, బీసీ, ఓసీలకు ఒక్కొక్కటి చొప్పున, నాలుగో తరగతి ఇంగ్లీషు మీడియంలో ఎస్టీలకు 26 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు.

నేటి నుంచి ఆఈఇట్ రెండో దశ ప్రవేశాలు

ఏయూక్యాంపస్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న సెల్ఫ్ సపోర్ట్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు ఆదివారం నుంచి రెండో దశ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు సంచాలకులు ఆచార్య డి.ఎ.నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి 20 వరకు రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల అప్‌లోడ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఖాళీల వివరాలను ఈ నెల 21వ తేదీన వెబ్‌సైట్‌లో ఉంచుతారు. వెబ్ ఆప్షన్లు ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు ఇవ్వాలి. రెండో దశ సీట్ల కేటాయింపు ఈ నెల 27న జరుపుతారు. ప్రవేశాలు పొందిన వారు ఈ నెల 28 నుంచి జూలై 4వ తేదీ వరకు నిర్ణీత ఫీజుల చెల్లించాల్సి ఉంటుంది.

హడలెత్తించిన పిచ్చికుక్క

- పాడేరులో పది మందిపై దాడి

పాడేరు : జిల్లా కేంద్రమైన పాడేరు పట్టణంలో శనివారం ఓ పిచ్చి కుక్క స్వైర విహారం చేసి స్థానికులను హడలెత్తించింది. పది మందిని గాయపరిచింది. శనివారం ఉదయం రోడ్డుపై వెళ్తున్న వారిపై ఒకసారిగా దాడికి పాల్పడటంతో పది మంది గాయపడ్డారు. వారంతా స్థానిక జిల్లా ఆస్పత్రిలో ర్యాబిస్ వ్యాక్సిన్ వేసుకున్నారు.

పుడమితల్లి కరుణించేలా..

సిరులు పండేలా..

- చింతూరు ఏజెన్సీలో భూమి పండగ సందడి
- కులదేవతలు, విత్తనాలు, భూమిని ఆరాధిస్తూ పూజలు
- తొలకరి ప్రారంభంలో మూడు రోజులు నిర్వహణ
- విలీన మండలాల్లో ప్రకృతిని కొలిచే ఆచారం
- కొనసాగిస్తున్న గిరిజనులు

ప్రకృతిని కొలిచే ఆచారాలు గిరిజన ప్రాంతాల్లో కొనసాగుతున్నాయి. తమకు అన్నం పెడుతున్న పుడమిని, అడవి తల్లిని గిరిజనులు ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమిస్తారు... ఆరాధిస్తారు. దీనిలో భాగంగా నిర్వహించే భూమి పండగ వారి సంస్కృతీ సంప్రదాయాలకు అద్దంపడుతోంది. తొలకరి ప్రారంభంలో మూడు రోజుల పాటు జరిగే ఈ పండగ విలీన మండలాల్లో కోలాహలంగా సాగుతోంది. వర్షాలు సమృద్ధిగా కురిసి, తమ భూముల్లో సిరులు పండాలని కోరుకుంటూ కుల దేవతలు. నేలతల్లికి పూజలు చేస్తారు. అనంతరం తమ పొలాల్లో విత్తనాలు చల్లడమే ఈ పండగ ప్రాముఖ్యత. ఈ సందడి ముగియగానే అందరూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతారు.



కులదేవతలకు పూజలు చేస్తున్న పూజారి



చందాలు వసూలు చేస్తున్న ఆదివాసీ మహిళలు



సంప్రదాయ వేటకు విల్లంబులతో సిద్ధంగా ఉన్న గిరిజనులు

చింతూరు: వార్షిక వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందు అంటే తొలకరి ప్రారంభంలో గిరిజనులు భక్తిశ్రద్ధలతో భూమి పండగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రస్తుతం చింతూరు ఏజన్సీ వ్యాప్తంగా ఈ పండుగను వారు కోలాహలంగా నిర్వహిస్తున్నారు. చింతూరు, కూనవరం, వీఆర్‌పురం, ఎటపాక మండలాల్లోని ప్రతిగ్రామంలో పండగతో సందడి వాతావరణం నెలకొంది.

రేలా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణ..

భూమి పండగలో మహిళల రేలా నృత్యాలు, అడవి జంతువుల వేట ఎంతో ప్రాముఖ్యమైనవి. పండగ నిర్వహించే రోజుల్లో గ్రామంలోని మహిళలంతా కలసి ఉదయమే సమీపంలోని ప్రధాన రహదారుల వద్దకు చేరుకుంటారు. చెక్‌పోస్టు మాదిరిగా కర్రలను అడ్డుగాపెట్టి అంతా కలసికట్టుగా నృత్యాలు చేస్తూ వచ్చేపోయే వాహనాలను ఆపి చందాలు వసూలు చేస్తారు. సొమ్ములు ఇంత ఇవ్వాల్సిందే అంటూ వారు ఎవరినీ బలవంత పెట్టరు. వాహనాదారులు ఎంతిస్తే అంతే తీసుకుని వారికి బొట్టుపెట్టి దీవిస్తారు. వాహనదారుల నుంచి వసూలు చేసిన మొత్తాన్ని పూజా కార్యక్రమాలకు వినియోగిస్తారు.

ప్రతీ ఇంటి నుంచి వరి విత్తనాల సేకరణ

పండగ ప్రారంభానికి ముందుగా గ్రామ పూజారి గ్రామ దేవతలను శుద్ధి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం విల్లంబులను తయారు చేసి పండుగ ఏరోజు చేయాలి.. విత్తనాలు ఏరోజు చల్లాలో నిర్ణయిస్తారు. పండగలో భాగంగా తొలిరోజు కొండదేవత పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రెండో రోజు ప్రతి ఇంటినుంచి సేకరించిన వరి విత్తనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడే తయారు చేసిన వంటలను నైవేద్యంగా స్వీకరిస్తారు.

బురద, పేడ నీళ్ల చల్లి.. : పురుషులు అడవి జంతువుల వేటకు వెళ్లేందుకు ఉదయమే గ్రామస్తులంతా గ్రామ పొలిమేర వద్దకు చేరుకుంటారు. మహిళలు గ్రామదేవతల పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ వేటకు వెళ్లే పురుషులను బురద, పేడనీళ్ల చల్లి పంపిస్తారు. వారు వేటాడి విజయవంతంగా తిరిగి రావాలని కోరుకుంటూ పొలిమేరల్లోనే నృత్యాలు చేస్తూ వారి రాకకోసం ఎదురుచూస్తారు.

జంతువును వేటాడకుంటే..

వేట సజావుగా సాగాలని పురుషులు ఓ కోడిగుడ్డును విల్లంబుతో గురిచూసి కొట్టి అడవికి వేటకోసం బయలు దేరుతారు. వేటలో భాగంగా ఏదైనా జంతువు లభిస్తే దానిని గ్రామానికి తీసుకొచ్చి దాని మాంసాన్ని అందరూ సమానంగా పంచుకుని ఆరగిస్తారు. వేటకు వెళ్లిన పురుషులు ఒట్టి చేతులతో తిరిగొస్తే పొలిమేరల్లో వారికోసం వేచి ఉన్న మహిళలు వారిపై పసుపునీళ్లు చల్లి నృత్యాలు చేస్తారు. అనంతరం ఈ ఏడాది పంటలు బాగా పండాలని కులదేవతలను, భూమితల్లిని తలచుకుంటారు. విత్తనాలు చల్లి పండగను ముగిస్తారు.

బాధిత బాలికకు అరకు ఎంపీ పరామర్శ

మెరుగైన వైద్యం అందించాలని సూచన



బాలిక చికిత్స పొందుతున్న వార్డులో వైద్యులతో మాట్లాడుతున్న అరకు ఎంపీ తనూజారాణి

మహారాణిపేట (విశాఖ): పాడేరులో అఘాయిత్యానికి గురై గాయపడి కేజీహెచ్ గైనకాలజీ వార్డులో చికిత్స పొందుతున్న చిన్నారిని శనివారం అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజారాణి పరామర్శించారు. అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్‌తో మాట్లాడి బాలిక ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీ కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమాజంలో చిన్నారులపై ఇలాంటి దుర్ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఇక్కడి నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కూడా ఆమె మాట్లాడారు. బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్ పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాలు జలమయం

విస్తారంగా వర్షాలు



మాలిసింగారంలో కురుస్తున్న వర్షం



బాసలబంద ప్రాంతంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వరదనీరు



వర్షంతో చిత్తడిగా మారిన అనంతగిరి

హుకుంపేట: మండలంలో శనివారం ఉదయం ఉరుములు,మెరుపులతో భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. తీగలవలస పంచాయతీ కామయ్యపేట, గుర్రలతోట, బాసలబంద, గరుడాపల్లి, రాతులపుట్టు, ఆమురు గ్రామాల్లో వర్షాలు కారణంగా పొలాల్లో భారీగా నీరు చేరింది. ఉరుములు, పిడుగుల శబ్దాలకు గిరిజనులు భయాందోళన చెందారు.

అనంతగిరి: మండలంలోని మధ్యాహ్నం నుంచి ఏకదాటిగా కురుస్తున్న భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఉదయం ఎండతీవ్రతకు జనం అల్లాడిపోయారు. మధ్యాహ్నం నుంచి వాతవరణంలోని మార్పు చోటుచేసుకుంది. ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పంటపొలాల్లో నీరు చేరింది.

సాక్షి,పాడేరు: జిల్లా కేంద్రమైన పాడేరు పరిసర గ్రామాల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి వర్షం కురుస్తూనే ఉంది.గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు గెడ్డలు, వాగుల్లో నీటి ప్రవాహం పెరిగింది.

అరకులోయ రూరల్: మండలంలో శనివారం మధ్యాహ్నం నుంచి ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఉరుములు, పిడుగులు, ఈదురు గాలలు కారణంగా గిరిజనులు ఇళ్లకే పరిమితం అయ్యారు.

మాజీ ఎమ్మెల్యే 'గిడ్డి' చిందులు

- విత్తన పంపిణీలో ప్రొటోకాల్ పాటించిన ఆర్‌బీకే సిబ్బందిపై ఆగ్రహం
- అధికార పార్టీ నేతలకు ఎందుకు చెప్పలేదని ఈశ్వరి ధ్వజం
- ఇలాగైతే పరిస్థితులు వేరుగా ఉంటాయని హెచ్చరిక



వ్యవసాయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ

కొయ్యూరు: విత్తన పంపిణీ కార్యక్రమం వివాదంగా మారింది. చీడిపాలెం ఆర్‌బీకేలో తొలుత ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ అంబటి నూకాలు శనివారం విత్తన పంపిణీ చేపట్టారు. ఆ తరువాత మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి వచ్చి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వ్యవసాయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారి పార్టీ నేతలకు చెప్పకుండా విత్తనాలు ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. ఇలాగైతే పరిస్థితులు వేరుగా ఉంటాయని హెచ్చరించారు. దీంతో వ్యవసాయ సిబ్బంది ఒకింత భయానికి లోనయ్యారు. ప్రొటోకాల్ మేరకు ఎంపీపీ ద్వారా పంపిణీ చేయించామని సిబ్బంది చెప్పారు.

మారుజాతి కలప పట్టివేత

- తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్న నూరకుంట గ్రామస్తులు
- అటవీ సిబ్బందికి అప్పగింత




లారీలో పట్టుబడిన మారుజాతి కలప

చింతూరు: ఆంధ్రా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల నుంచి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న మారుజాతి కలపను శనివారం నూరకుంట గ్రామస్తులు పట్టుకుని అటవీశాఖ అధికారులకు అప్పగించారు. వారి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని దొంగల జగ్గారం, అల్లిగూడెం సరిహద్దు అటవీప్రాంతంలో కొద్ది రోజులుగా తెలంగాణకు చెందిన కొంతమంది తునికి చెట్లను నరికి లారీల్లో తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ పాయం చంద్రయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు శనివారం కలపను తరలిస్తున్న లారీని పట్టుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కలప అక్రమంగా తరలిపోతుందని అటవీశాఖ సిబ్బందికి చెప్పినా పట్టించుకోలేదని.. దీంతో తామే లారీని పట్టుకున్నామని తెలిపారు. అనంతరం కలప లారీని వారు అటవీ సిబ్బందికి అప్పగించారు. కలప లారీని ఏడుగుర్లాళ్లపల్లి అటవీ కార్యాలయానికి సిబ్బంది తరలించారు. లారీలో 132 తునికాకు దిమ్మలున్నాయని, వాటి విలువ రూ.2 లక్షలు ఉంటుందని కూనవరం రేంజ్ అధికారి మోహిని విజయలక్ష్మి తెలిపారు. ఘటనాస్థలాన్ని డీఎఫ్‌వో బబిత సందర్శించారు. కలప అక్రమ రవాణాపై వివరాలు సేకరించారు.

హుకుంపేట మోదమ్మకు ఉత్సవ శోభ

నేటి నుంచి మూడు రోజులు అమ్మవారి జాతర





ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల అలకంరణ (ఇన్‌సెట్) అమ్మవారు

హుకుంపేట: గిరిజనుల ఆరాధ్యదైవం మోదకొండమ్మ తల్లి జాతర మహోత్సవాలు మండల కేంద్రంలో ఆదివారం నుంచి ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిని ఈనెల 18 వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహక అధ్యక్షుడు పాంగి అనిల్ తెలిపారు. ఉత్సవాల సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల నుంచి అమ్మవారి ఆలయం మీదుగా వెలుగు కార్యాలయం వరకు విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు విచ్చేసి అమ్మవారి జాతరను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ కోరింది.



క్లుప్తంగా

పాడేరులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం రేపు

పాడేరు : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు చదువుకొని వివిధ రంగాల్లో స్థిరపడిన వారితో ఈనెల 17న కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టిబ్బాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పోక్సో కేసులో నిందితుడు అరెస్ట్

అడ్డతీగల : అడ్డతీగల మండలం కోవెలపాలెంలో ఈనెల 11 న ఆరేళ్ల బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన నిందితుడు చెక్కా బాలురెడ్డిని శనివారం అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ అప్పలరాజు తెలిపారు. పనస తొనలు ఇస్తానని చెప్పి పిలిచి ఉద్దేశ్యపూర్వకంగా ఆరేళ్ల బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడి ఆ సమయంలో బాలిక తల్లిదండ్రులు రావడంతో పరారైన చెక్కా బాలురెడ్డి పై భాదితురాలు తల్లిదండ్రులు పిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేశామన్నారు. రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ అడహళ్లి దర్యాప్తు నిర్వహించారన్నారు. తమకు అందిన సమాచారం మేరకు శనివారం ఈ కేసులో నిందితుడు చెక్కా బాలిరెడ్డిని అడ్డతీగల ఆర్టీసీ బస్టాండ్ వద్ద అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించారన్నారు.

పోటెత్తిన భక్తజనం

కొమ్మాది (విశాఖ) : రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. శ్రీవారికి ప్రీతికరమైన రోజు కావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రీవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. వేకువజామున సుప్రభాత సేవ, తోమాల సేవ, అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.

Father's ఫాదర్స్‌డే శుభాకాంక్షలు

Merit Admissions Open
CHAITANYA
DEGREE & PG COLLEGE FOR WOMEN
Affiliated to Andhra University
Chaitanya Nagar, Old Gajuwaka, Visakhapatnam-26.
Ph: 9247569901, chaitanyawomenscollege.vsp@gmail.com
4 YEAR DEGREE COURSES | PG COURSES
B.Sc. HONS. ▸ Artificial Intelligence & Robotics ▸ Computer Science ▸ Data Science ▸ Mathematics ▸ Physics ▸ Chemistry ▸ Zoology ▸ Micro Biology
B.C.A. Hons. B.B.A. Hons. B.Com Hons. ▸ Computer Applications
M.Sc. Zoology | Organic Chemistry| Mathematics | Computer Science
▸ M.Com Masters of Commerce
▸ MHRM - Masters of Human Resource Management
MERIT SCHOLARSHIPS
▸ Above 980 Marks - 100%
▸ 960-980 Marks - 50%
▸ 940-960 - 25%

రెచ్చిపోతున్న చైన్ స్నాచర్లు

- రాజవొమ్మంగిలో మూడు రోజుల్లో రెండు సంఘటనలు
- ఆందోళనలో మహిళలు


దూసరపాములో చైన్ స్నాచింగ్ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ వెంకయ్య

రాజవొమ్మంగి: ప్రశాంతతకు మారుపేరైన రాజవొమ్మంగిలో కొత్తగా చైన్ స్నాచింగ్ దొంగలు ప్రవేశించారు. గడచిన మూడు రోజుల్లో జరిగిన రెండు చైన్ స్నాచింగ్ సంఘటనలపై స్థానికులు తీవ్రమైన ఆందోళనకు గురౌతున్నారు. మండలంలోని దూసరపాము గ్రామంలో ఓ పూరింటిలో నిద్రిస్తున్న అయితిరెడ్డి అచ్చమ్మ మెడలోని రెండు పేటల గొలుసు(కాసు బరువు గల బంగారం, విలువ సుమారు రూ. 60వేలు)ను శనివారం తెల్లవారుజామున ఓ ఆగంతకుడు తెంపుకొని మోటారు సైకిల్‌పై పరారైనట్టు ఎస్ఐ వెంకయ్య తెలిపారు. కాగా ఈ ప్రమాదంలో అప్రమత్తమైన అచ్చమ్మ గొలుసును గట్టిగా పట్టుకోవడంతో చెయిన్‌లో కొంతభాగం తన చేతిలో ఉండిపోయినట్టు ఆమె చెప్పారు. సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్ఐ వెంకయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం రాజవొమ్మంగి శివారు కన్నయమ్మపేట వద్ద ఓ బడ్డీ నిర్వహిస్తున్న మహిళ మెడలోని బంగారు గొలుసును తెంపుకొని ఆగంతకులు మోటారు బైక్‌పై పరారీ అయినట్టు సమాచారం. దీనిపై ఎస్ఐ వెంకయ్య మాట్లాడుతూ కన్నయమ్మపేటలో జరిగిన సంఘటనపై ఇప్పటివరకు తమకు ఫిర్యాదు అందలేదన్నారు. చైన్ స్నాచింగ్ సంఘటనలపై ప్రత్యేక నిఘా ఉంచామని, అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సంఘటనపై సమగ్ర విచారణ జరుపుతామన్నారు.

ఆరిల్లోవలో రంగురాళ్ల తవ్వకాలు


రంగురాళ్ల తవ్వకాలు జరిగినట్లు ఆనవాలు ఉన్న ప్రదేశం

గొలుగొండ: ఆరిల్లోవ అటవీ ప్రాంతంలో ఉన్న రంగురాళ్ల క్వారీలో మళ్లీ తవ్వకాలు జరిగాయి. ఈ ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్న సిబ్బంది శుక్రవారం తవ్వకాలు జరుగుతున్న సమయంలో ఎక్కడ ఉన్నారో తెలియని పరిస్థితి. ఆరిల్లోవ అటవీ ప్రాంతంలో ఏడాది క్రితం రంగురాళ్ల క్వారీ బయటపడింది. ఇక్కడ అక్రమ తవ్వకాలు జరపకుండా రాత్రి సమయంలో గస్తీ నిర్వహించేందుకు సిబ్బందిని ఏర్పాటు చేశారు. పగటి పూట బీట్ సిబ్బంది గస్తీ నిర్వహిస్తుంటారు. శుక్రవారం ఉదయం సిబ్బంది విధులు ముగించుకొని వెళ్లాక తవ్వకాలు జరిగాయో.. లేక రాత్రి సిబ్బంది ఉన్న సమయంలోనే తవ్వకాలు జరిగాయో తెలియడం లేదు. విలువైన క్యాట్ ఐ రకానికి చెందిన రంగురాళ్లు ఇక్కడ లభ్యం కావడంతో కొంతమంది తవ్వకందార్లు ఈ రంగురాళ్ల కోసం చాలా రోజుల నుంచి నిఘా ఏర్పాటు చేసుకొని తవ్వకాలు చేశారని భావిస్తున్నారు. వీరికి సిబ్బంది సహకారం అందించారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహిస్తే సమాచారం వచ్చే అవకాశం ఉంది.

ఘనంగా తులసీదళార్చన

దాబాగార్డెన్స్ (విశాఖ) : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో శనివారం సహస్ర తులసీదళార్చన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. అమ్మవారి త్రికాల పంచామృతాభిషేక సేవలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. సహస్ర తులసీదళార్చనలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,500, త్రికాల పంచామృతాభిషేక సేవలో పాల్గొనే భక్తులు రూ.1,000 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చని ఆలయ ఈవో పి. శ్రీనివాసులరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు కె. తిరుమలేశ్వరరావు, వెంపలి రాంబాబు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఐదేళ్లలో 5 లక్షల హెక్టార్లలో ఆయిల్‌పామ్ సాగు


ఆయిల్‌పామ్ సాగును పరిశీలిస్తున్న పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ మల్లేశం

దేవరాపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దేశ వ్యాప్తంగా ఐదేళ్లలో ఐదు లక్షల హెక్టార్లలో ఆయిల్‌పామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ మల్లేశం పూల చెప్పారు. దేవరాపల్లిలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటలను బృందంతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అధిక దిగుబడులు సాధించేందుకు మెలకువలను ఆయన రైతులకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో 80 శాతం, తెలంగాణలో 15 శాతం, మిగిలిన రాష్ట్రాల్లో 5 శాతం ఆయిల్‌పామ్‌ను సాగు చేస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం పెద్దాపురం, కృష్ణాపురంలలో పామాయిల్ నూనె శుద్ధి కార్మాగారాలు ఉన్నాయన్నారు. తమ కొనుగోలు కేంద్రంలో గెలలు విక్రయించిన 14 రోజుల్లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధర ఆధారంగా నగదు జమ చేస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం టన్ను ఆయిల్‌పాం ధర రూ.13,284 ఉందని తెలిపారు. రైతుల వినతి మేరకు అదనంగా ఆయిల్‌పామ్ గెలల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయన వెంట సంస్థ జనరల్ మేనేజర్ టి.రమణ, అసోసియేషన్ జనరల్ మేనేజర్ పట్టాభి రామిరెడ్డి, మేనేజర్ చంద్రశేఖర్ తదితర సిబ్బంది ఉన్నారు.

సాగర తీరంలో సాయి పల్లవి



కొమ్మాది (విశాఖ): భీమిలి బీచ్‌రోడ్డు మంగమారిపేటలో సినిమా షూటింగ్ సందడి నెలకొంది. రామాద్రి బీచ్‌తీరంలో ఏర్పాటు చేసిన సెట్‌లో శనివారం తండేల్ అనే సినిమాకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో అక్కినేని నాగచైతన్య, సాయిపల్లవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. శ్రీకాకుళంలోని మత్స్యకారుల వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను ఇక్కడ వేసిన సెట్‌లో చిత్రీకరిస్తున్నారు. బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. సినిమా షూటింగ్ చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున ఇక్కడకు చేరుకున్నారు. మరో నాలుగు రోజుల పాటు ఇక్కడ ఈ సినిమా షూటింగ్ జరుగుతుందని చిత్ర యూనిట్ తెలిపింది.

పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు అభినందనల వెల్లువ


ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును సన్మానించి అంబేడ్కర్ చిత్రపటాన్ని అందజేస్తున్న ఎస్టీ కమిషన్ సభ్యురాలు లిల్లీ, సురేష్ దంపతులు


పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును సన్మానిస్తున్న ఎస్టీయూ నేతలు

సాక్షి,పాడేరు: పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు జంపరంగి లిల్లీ, వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు తెడబారికి సురేష్‌కుమార్‌లు శనివారం పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటాన్ని అందజేశారు.అలాగే ఎస్టీయూ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు సికారి శేషగిరిరావు, గిడ్డి వరలక్ష్మి, భీమవరపు జానకీలు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును దుశ్శాలువాతో సన్మానించి అభినందించారు.

ఆదివాసీ హక్కులు,చట్టాలను పరిరక్షించాలి

సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంతాల నాగేశ్వరరావు


నిరసన తెలుపుతున్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ నేతలు

ముంచంగిపుట్టు: ఆదివాసీల హక్కులు,చట్టాలు పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్క గిరిజనుడిపై ఉందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంతాల నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో శనివారంఆదివాసీ సంక్షేమ పరిషత్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆదివాసీల హక్కులు, చట్టాలు, పీసా చట్టం అమలుపై చర్చించారు. అనంతరం ఆదివాసీ చట్టాలు అమలు చేయాలని ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, చట్టాలను పటిష్టంగా అమలు చేసే విధంగా అందరూ పని చేయాలని అన్నారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జి.కోటిబాబు,ఉపాధ్యక్షులుగా ఆర్.భాస్కర్‌రావు, మండల కార్యదర్శిగా టి.జయరాం, సహాయ కార్యదర్శిగా కె.అనిల్, కోశాధికారిగా పి.చిరంజీవిని ఎన్నుకున్నారు. ఆదివాసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సీహెచ్.లోహితాసుడు పాల్గొన్నారు.

మా కుటుంబాలను రోడ్డున పడేయొద్దు

- ప్రభుత్వ మద్యం దుకాణ ఉద్యోగుల ఆందోళన
- ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్


ముంచంగిపుట్టులో మద్యం దుకాణం ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ముంచంగిపుట్టు: మండల కేంద్రం ముంచంగిపుట్టులో శనివారం ప్రభుత్వ మద్యం దుకాణాల ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. మా కుటుంబాలను రోడ్డున పడేయొద్దు..ఉద్యోగ భద్రత కల్పించాలంటూ వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ ఆర్.రాంబాబు, సేల్స్‌మన్లు సింహాచలం, పెదబాబు, మల్లేష్, వాచ్‌మన్లు చంద్రశేఖర్, పూర్ణచంద్రరావు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రైవేట్ మద్యం దుకాణాలను రద్దు చేసి 2019లో సొంతంగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేసిందన్నారు. అర్హతకు అనుగుణంగా ఉద్యోగులను నియమించి ఉపాధి కల్పించిందన్నారు. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా 18వేల మందికి ఉపాధి ఏర్పడిందన్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలో ప్రైవేట్ వ్యక్తులకు టెండర్ల ద్వారా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ విధానాన్ని అవలంభిస్తే వీటిపై ఆధారపడి ఉన్న 18వేల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని వాపోయారు. ప్రభుత్వం తమ విద్యార్హత,సీనియారిటీని పరిగణనలోకి తీసుకుని మరో డిపార్టుమెంట్‌లో ఉద్యోగం కల్పించి న్యాయం చేయాలని వారు విన్నవించారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Affiliated to Dr.YSR UHS, APSAHP Council & Inter Boards
పారా మెడికల్ డైరెక్ట్ అడ్మిషన్లు
DDR COLLEGE
VISAKHAPATNAM
Best Job Guaranteed Bachelor & Diploma Courses
• MPHW/GNM
• DMLT/BSC MLT
• D.ANASTESIA/DIALYSIS
• D.CATHLAB
✓30 Years old campus
✓100% Thery and Practicals
✓Practicals @ KGH ✓100% Placements
✓Best College in Vizag
Website : ddrgroupinstitutions.site
8919624744, 7989758868

26 Yrs Expertise
IIT & NEET
Foundation
Classes 6th to 10th
CBSE Tuitions Available
VINEX TEAM
Dwarakanagar, Vizag, 9849498582

Education

PARAMEDICAL
■ పారామెడికల్: Diploma in Medical Laboratory Technology, Diploma in Medical Imaging Technology, Diploma in Cath Lab Technology, Diploma in Operation Theater Technology, Diploma in Anaesthesia Technology, Inter, MLT, Inter MPHW (F) అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇనిస్టిట్యూట్, VJA. Dr. T. రామకృష్ణ. ✆ 98482 42880. [B-1239358]

TUTION CENTRE
■ క్రిస్టియన్ ట్యూషన్ సెంటర్ ఫ్రీ ఎడ్యుకేషన్: LKG to 7th Class, Telugu & English Mediem. మధురవాడ పరిసర ప్రాంతాలవారికి మాత్రమే. ఫోన్ కాల్ చేసి పేర్లు నమోదు చేసుకున్న మొదటి 50 మంది విద్యార్థులకు మాత్రమే అవకాశం. ఇట్లు ఎం.మోజేష్, సెల్: 90103 78841, పాత మధురవాడ, విశాఖపట్నం-48. [V- 776853]

Real Estate
■ 1 రూపాయితో మీ ఫ్లాట్ సొంతం చేసుకోండి (100% లోన్) అనకాపల్లి నేషనల్ హైవేకి ఆనుకొని ఉన్న 70 ఎకరాల VMRDA అప్రూవల్ లేఅవుట్ నందు. ఫోన్ : 83676 48891 [V- 776865]

FLAT FOR SALE
■ 1450 Sft. East & West Facing Flats for sale in Akkayyapalem Near Maharani Parlour, Vizag - 16. Ph : 90307 77737, 88859 26926 [V- 2568]
■ 2BHK, 3BHK Flats for Sale in Bheemili. East & West Facing, Gated Community. Ph : 90592 22202, 98661 26295 [V- 776866]

HOUSE FOR SALE
■ Vuda 3 BHK Duplex Houses for Sale 2400 Sft. with Car Parking at Sujathanagar, Teachers Layout, Cont: 98482 15235, 0891-2558326. [V- 823802]

LAND FOR SALE
■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 17 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 63094 13937 [V- 1988]

PLOT FOR SALE
■ విశాఖలో పరవాడ దగ్గర ఉడా అప్రూవ్డ్ లేఅవుట్‌లో 40 Ft. BT రోడ్లు, డ్రైనేజీ, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥రూ. 6500/- లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V- 1987]
■ రూ. 90,000/- బహుమతి Plot కొన్నవారికి. కొత్త వెంచర్ వారాహి టౌన్షిప్‌లో వెంటనే ఇంటిని కట్టుకొనుటకు. విజయనగరం - విశాఖ 5th బెటాలియన్ హైవేకి 2 మినిట్స్ VMRDA గేటెడ్ కమ్యూనిటీలో Plots అమ్మబడును కలవు. ఫోన్ : 73867 21402 [V- 3105]
■ VUDA Approved 167 Sq.Yards Plot for Immediate Sale at Bhagatsing Nagar, Gopalapatnam. Ph : 98850 28799 [V- 786821]
■ 300 Sq.yds. Plot for sale Size 45x60 at Mudurthy near Munagapaka it is 11 KMs from Anakapalli & 8 KMs from Venkannapalem. Ph : 93928 43246 [V- 2560]
■ పెందుర్తి, పినగాడి రాయపూర్ హైవే దగ్గరలో 30 & 40ft. తారురోడ్స్‌తో గజం @ 8500/- & L కోట, బొడ్డాం దగ్గర 30ft రోడ్స్, లాండ్ కవర్స్, మామిడి, నిమ్మ, కొబ్బరి మొక్కలతో గజం @ 4,500/-. ఫోన్ : 98859 57795 [V- 3100]
■ North Face Plot 311 Sqyds 40x70 @ Chandipuri Colony on 40 Feet Road, Prahaladapuram Gopalapatnam For Sale, Clear Title, No Brokers. Ph: 9959100999. [HA-213]
■ వర్షపట్నం-బలిఘట్టం లేఅవుట్‌లో 196 గజాలు 2 రోడ్ల కార్నర్ 40 Ft. రోడ్డు & ఆనందపురం - పెందుర్తి హైవే సింహాచలం దగ్గర VMRDA అప్రూవ్డ్ 521, 588, 1064, 1758 గజాలు & గండిగుండం దగ్గర రామవరంలో 16 సెంట్లు (N/F) & లంకెలపాలెం - అనకాపల్లి హైవే ఆనుకొని కమర్షియల్ స్థలం 656 గజాలు (N/F). ఫోన్ : 98851 66445 [V- 823806]
■ VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళు మధ్యలో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 18,500/- సంప్ర: ✆ 63028 55524 [B-23]

TO-LET
■ 3BHK 2500 Sq.Ft. 10-3-8, Vaisakhi Residency Flat No. 311, C-Block, Kailasameta, VSP - 530003. Ph : 98497 62666 [V- 786812]
■ 2BHK, 3rd Floor, Silver Spings Apartments, Flat No. 402, Main Road HDFC Building, Visalakshinagar, Visakhapatnam. Ph: 99491 13729. [V- 786815]
■ 2BHK, Ground Floor, MVP Colony, Sector-3, Flat No.180, Near Little Angle School, MVP Colony, Visakhapatnam. Ph: 99491 13729. [V- 786814]

TO-LET COMMERCIAL SPACE
■ 1250 Sft. commercial Space rednam Alcazar F-1 Opposite SBI Main Branch, Old Jail Road Junction. VSP - 530002, Ph : 98497 62666 [V- 786811]

Services

ఆల్కలైన్ వాటర్
■ ఆల్కలైన్ వాటర్ ఎందుకు త్రాగాలి? శరీరంలోని విష పదార్థలను తొలగించి తక్షణ శక్తినిచ్చి రోగ నిరోధక శక్తిని పెంచును. ఫోన్: 93981 20181. [V- 12034]

BUSINESS OFFER
■ ZED పే - యాప్ ద్వారా CASH BACK సంపాదన అవకాశం. "మా ద్వారా" రుజువు చేసుకొన్నవారికి "GIFT MONEY", మీరు కొనిపించడం ద్వారా "HAPPPY MONEY", ONLINE సర్వీసులద్వారా CASH BACK. 63001 72408 [V- 2589]

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 12047]

OLD AGE HOME
■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన పున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 786884]

SEPTIC TANK CLEAN
■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయ్యబడును. ఫోన్: 93931 55552, 96765 57552 [V-2580]

Wanted
■ మీకు బైక్ ఉంటే, సంపాదన పక్కా..! రూ. 1500/- Day. మన విశాఖ మరియు పరిసర ప్రాంతాలలో..! Benefits : P/F జాబ్, 0% కమీషన్, 25% కొత్త రేట్ కార్డ్, ట్రైల్/డీజిల్ ఇన్సెంటివ్స్, 5 లక్షల వరకు ఇన్సూరెన్స్. ఫోన్ : 73862 67109, 040-48937812 [V- 12193]
■ ఆయా కావలెను. స్కూల్‌నందు పనిచేయుటకు 45 సం॥ లోపు గల ఆడమనిషి స్కూల్‌కు ఆయాగా కావలెను. అడ్రస్ : N.T. స్కూల్, అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డు దగ్గర, విశాఖపట్నం-16. ఫోన్ : 96521 62288 [V- 2588]
■ Wanted Field Exectives & Telecallers to work in Banking Sector. Good Salary + Incentives. Cont : Time 10am -6pm. Ph : 79013 33864 [V- 786885]
■ వైజాగ్‌లో 20 సం॥లు విజయవంతంగా కొనసాగుతున్న ప్రముఖ సంస్థకు కొత్తగా Branches ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥ పైబడిన M/F, House Wifes, Rtd. Persons, Managers గా కావలెను. Attractive Sal + Incen కలదు. ఫోన్ : 95500 97707 [V- 12196]
■ Wanted Jobs Available for 10th, Inter, ITI, Degree, B.Tech, P.G. Permanent Post. Cont: 93810 33566, 94922 36560 [V- 786817]
■ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్యాషియర్, బెల్‌బాయ్స్, వెయిటర్స్ కావలెను. సంప్రదించండి. ఫోన్ : 92462 34599 [V- 0138]
■ Priyanka's Vidyodaya High School, Near Neelamma Vepachettu, Vizag. Wanted Teachers : 6th - 10th Maths, English, Computers, Walk-in with CV. Cont : 81251 80019, 91779 09966 [V- 9843]
■ Wanted Marketing Executives (M/F), Team Leaders (M/F) for Home Loan sales. Abhi Associates , NAD X Road, Vizag. Ph : 93929 62821 [V- 780440]
■ Wanted Teachers to teach LKG to 5th all Subjects, 6th to 10th, Hindi, Social, Maths, Bhavisya E.M. School, Poorna Market & Reading Room, Ph: 90006 58421. [V- 823804]
■ Wanted Placement ofiicer & PRO. Qly: Any degeree with 2 wheeler. Cont: KFRC, KIMS Icon campus, Sheelanagar, VSP. 7207953919 [S- 5775]
■ Wanted Teachers Hindi Primary, Pet, English, Social, Physics for high school. Sri Vikas E.M. High School. Cell: 7993632358, 94411 66669 [T-800288]
■ Wanted Male Principals (Academic) Administrative officers Qualification: Any Graduation Age: 30-45 (must be married) 5+years Experience in Education or any other sectors. Salary: 35,000/- to 40,000/- work, Location : Vizag. Contact: 9248733302 [G-5431]
■ గైనకాలజిస్ట్ & OT టెక్నీషియన్ కావలెను. అన్ని సదుపాయాలు గల ములుగు, వరంగల్ లోని ఒక హాస్పిటల్‌లో ఫుల్ టైమ్ కొరకు సంప్రదించండి నెం. 9949015656. [Z-1080589]

FACULTY TEACHERS
■ Wanted Teachers for a School in Yendada, For Higher Classes Maths, Hindi, PET and English. Ph: 9885756506 / 8374619592 [HA-247]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిం దిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
• అద్దెకు • అమ్మకం • రియల్ ఎస్టేట్ • వెహికిల్స్ • ఆటోమొబైల్స్ • కంప్యూటర్స్ • సర్వీసెస్ [illegible]
అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

గురుపౌర్ణమి వేడుకకు అరకు ఎమ్మెల్యే మత్స్యలింగంనకు ఆహ్వానం


అరకు ఎమ్మెల్యే మత్స్యలింగంను సన్మానిస్తున్న షిర్డీ సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని సీకాలనీలో ఉన్న షిర్డీ సాయిబాబా ఆలయంలో జూలై 21న నిర్వహించనున్న గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంను శనివారం ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయంలో నిర్వహించనున్న గురుపౌర్ణమి వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. వేడుకలకు విచ్చేయాలని ఎమ్మెల్యే మత్స్యలింగంను ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసరాజు, నాగేశ్వరరావు, చిరంజీవి, బొంజుబాబు తదితరులున్నారు.

ఉక్కు కేవీలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కేంద్రీయ విద్యాలయంలో ఈ నెల 18,19 తేదీల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగ నియామకాలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ వంశీకృష్ణ తెలిపారు. 18న పీజీటీ విభాగంలో ఇంగ్లిష్, హిందీ, గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, కామర్స్, ఎకనామిక్స్ ఉపాధ్యాయులకు, టీజీటీ విభాగంలో ఇంగ్లిష్, హిందీ, సంస్కృతం, గణితం, సైన్స్, సోషల్ సైన్స్ సబ్జెక్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. 19న పీఆర్‌టీ, పీజీటీలో కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, డాన్స్ కోచ్, స్పోర్ట్స్ కోచ్, స్పెషల్ ఎడ్యుకేటర్, యోగా ఇన్‌స్ట్రక్టర్, ఎడ్యుకేషనల్ కౌన్సిలర్, నర్స్ పోస్టులకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. అర్హులైన అభ్యర్థులు అన్ని ధ్రువీకరణపత్రాలతో ఆయా తేదీల్లో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. ఉదయం 8.30 గంటల నుంచి వరకు దరఖాస్తుల స్వీకరణ అనంతరం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు విద్యాలయం వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

గంజాయితో ఒకరి అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ సురేంద్రనాయుడు

గంట్యాడ (విజయనగరం జిల్లా): గంజాయి తరలిస్తున్న ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక రూరల్ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీనివాసరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ సురేంద్రనాయుడు శనివారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం శెట్టిబంద గ్రామానికి చెందిన వంతల డంబుతో పాటు మరో నలుగురు వ్యక్తులు ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరి నుంచి 49 కిలోల గంజాయిని తీసుకువచ్చి విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఓ వ్యక్తికి అప్పగించేందుకు బేరం కుదుర్చుకున్నారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం నిందితులు ఆటోలో గంజాయి తీసుకువస్తూ కొతారుబిల్లి జంక్షన్ వద్దకె వచ్చేసరికి సరకు అప్పగించాల్సిన వ్యక్తికి ఫోన్ చేశారు. ఆయన ఆర్టీసీ కాంప్లెక్స్‌కు రావడానికి కొంత సమయం పడుతుందని చెప్పడంతో నిందితులు బుడతానపల్లి రోడ్డులో ఉన్న ప్రభుత్వ కళాశాల వద్దకు చేరుకున్నారు. ప్రధాన నిందితుడు డంబును అక్కడే ఉంచి మిగిలిన నలుగురు బయటకు వెళ్లారు. గంజాయి తరలిస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందడంతో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది కలిసి దాడిచేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గంజాయితో ఉన్న ఆటోను సీజ్ చేశారు. డంబును కోర్టులో హాజరుపరచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు సబ్‌జైల్‌కు తరలించారు. మిగిలిన నలుగురు నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సీఐ చెప్పారు.

హత్యా.. ఆత్మహత్యా?

- అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తి మృతి
- చెట్టుకు వేలాడి ఉన్న మృతదేహం


చెట్టుకు వేలాడుతున్న మృతదేహం

కొయ్యూరు : గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం చెట్టుకు వేలాడదీసి ఉంది. చీడిపాలెం పంచాయతీ సింగవరం ఐటీడీఏ కాలనీకి రెండు ఫర్లాంగుల దూరంలో వట్టి కాలువ ఒడ్డున వ్యక్తి ఒకరు చెట్టుకు ఉరి వేసుకుని మరణించారు. మృతుడి వయస్సు 45 సంవత్సరాలు దాటి ఉంటుందని భావిస్తున్నారు. శనివారం సాయంత్రం కాలువలో చేపలు పట్టేందుకు వెళ్లిన కొందరు మృతదేహాన్ని చూసి సమాచారం చెప్పారు. దీనిని అనుమానాస్పద మృతిగా భావిస్తున్నారు. నాలుగు రోజుల కిందటే ఇతను మరణించి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. వాతావరణం చల్లగా ఉండడంతో మృతదేహం కుళ్లినా దుర్వాసన రాలేదు. చెట్టుకు మృతదేహం వేలాడుతుందని సమాచారం రాగానే ఎస్ఐ రామకృష్ణ తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లారు. చెట్టుకు బార్బ్‌డ్ తీగను చుట్టి దానికి గుడ్డను చుట్టి ఉరివేసుకున్నట్టుగా మృతదేహం వేలాడుతోంది. చెట్టు కొమ్మలు ఎత్తుగా ఉండడం దానికి బార్బ్‌డ్ తీగలు చుట్టి ఉండడం అనుమానం కలిగిస్తుంది. మృతుడు చామనఛాయలో ఉన్నాడు. నిక్కర్, గళ్ల చొక్క , దాని లోపల ఎరుపు బనేను ధరించి ఉన్నాడు. మృతిని ఆత్మహత్యగానే భావిస్తున్నామని, దీనిపై పూర్తి విచారణ నిర్వహిస్తామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. వీఆర్వో మరియమ్మతో కలిసి శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించామన్నారు. ఎవరైనా తమ వారు అదృశ్యమయ్యారని భావిస్తే వెంటనే 9440904241 నంబరుకు సంప్రదించాలని సూచించారు.